
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక








సంపుటి : 1 సంచిక : 250 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 7 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 250 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 7 August 2024 PAGES : 8 PRICE : 3/-


# మల్లంపేటలో అక్రమంగా నిర్మిస్తున్న లక్ష్మి శ్రీనివాస్ సంస్థ విల్లాలు కూల్చివేత





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగస్టు 06**

అక్రమ కట్టడాలపై అధికార యంత్రాంగం కొరడా ఝుళిపించింది. మేడ్చల్ జిల్లా దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట లో నిర్మిస్తున్న అక్రమ విల్లాలు ను కూల్చేసింది. వివరాల్లోకి వెళ్లితే.. మల్లంపేట గ్రామ సర్వే నెంబర్ 170/6 లోని 2946.07 చదరపు గజాల ప్రభుత్వ స్థలంలో లక్ష్మి శ్రీనివాస్ అనే నిర్మాణ సంస్థ తప్పుడు పత్రాలను సృష్టించి వైడ్ నెంబర్.002095/హెచ్ఎండీఏ/0433/ఎంఈడి/2023 పేరిట 2023, మే 4 న 17 విల్లాలకు హెచ్ఎండీఏ అనుమ తులు పొందింది. దీనిపై ఫిర్యాదులు వెల్లువెత్తడంతో గతంలో అక్రమంగా నిర్మిస్తున్న విల్లాలను కూల్చివేశారు. అంతే కాకుండా జాయింట్ సర్వే నిర్వహించి హెచ్ఎండీఏ అనుమతులు రద్దు చేయాలంటూ 2024,ఏప్రిల్ 15 న దుండిగల్ తహసీల్దార్ హెచ్ఎండీఏ కమిషనర్ కు లేఖ కూడా రాశారు.అధికారులు అది ప్రభుత్వ స్థలమని ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ పలుమార్లు బోర్డులను కూడా పెట్టారు. అయితే ఇప్పటికీ నాలుగైదు సార్లు పెట్టినా ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు మాయమవడం.. తిరిగి రెవెన్యూ అధికారులు బోర్డులు పెట్టడం పరిపాటిగా మారింది.""లక్ష్మి శ్రీనివాస్ నిర్మాణ సంస్థ ప్రభుత్వ భూమిని ఆక్రమించి సాగిస్తున్న భూ దందా పై లక్ష్మి శ్రీనివాస్ సంస్థ యాజమాన్యం నాట్ టు ఎంటర్ ఫెయిర్ అని కోర్టు నుంచి ఉత్తర్వులు తెచ్చినట్లు అధికార యంత్రాంగాన్ని హెచ్చరిస్తూ తాజాగా బోర్డును ఏర్పాటు చేసింది. ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్న రెవెన్యూ మున్సిపల్ అధికారులు మంగళవారం ఉదయమే లక్ష్మి నిర్మాణ సంస్థ నిర్మిస్తున్న అక్రమ విల్లా లను భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చేశారు. దుండిగల్ ఇన్ స్పెక్టర్ సతీష్ ఎస్సై రామ్మోహన్ రెడ్డి పోలీసుల పహారాలో కూల్చివేతలు చేపట్టారు.డిప్యూటీ తహసీల్దార్ రెవెన్యూ ఇన్ స్పెక్టర్ ప్రదీప్ రెడ్డి సమక్షంలో కూల్చివేతలు చేపట్టారు. అయితే బాధితులు లక్ష్మి శ్రీనివాస్ సంస్థ విల్లాల కోసం తమను మోసం చేసి కోట్ల రూపాయలు వసూలు చేశారని ఘటన స్థలంలో ఆవేదన వ్యక్తంచేశారు. అయితే లక్ష్మి శ్రీనివాస్ నిర్మాణ సంస్థ కబ్జా కు యత్నించిన రూ.25 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని రక్షించాలని కబ్జా దారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు."

## గంజాయి విక్రయిస్తున్న జోగిని పల్లి వ్యక్తిని అరెస్ట్ చేసిన కోరుట్ల పోలీసులు



**షణ్ముఖ వెలుగు కోరుట్ల క్రైం ప్రతినిధి ఆగస్టు 06**

కోరుట్ల నియోజకవర్గంలోని పైడి మడుగు గ్రామ శివారులో ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద జోగిని పల్లి గ్రామస్తుడైన 19 సంవత్సరాల వయసు గల అలకుంట రాజేష్ అలియాస్ చందు అనే యువకుడు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు డబ్బులు సరిపోక ఇంకా సంపాదించాలనే దురాలోచన తో తక్కువ ధరకు నిషేధిత గంజాయిని కొనుగోలు చేసి దాని ద్వారా ఎక్కువ ధరకు అమ్ముకుందామని ఆలోచనతో రాజేష్ గత కొన్ని రోజులుగా కోరుట్ల పట్టణంలో దాని పరిసర గ్రామాలలో యువతకు గంజాయి తాగే అలవాటు ఉన్నవారికి గంజాయిని ఎక్కువ ధరకు విక్రయిస్తున్నాడు ఇట్టి సమాచారాన్ని తెలుసుకున్న కోరుట్ల పోలీసులు చాలా చాకచక్యంగా పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసుకొని అలకుంట రాజేష్ ను పట్టుకొని అరెస్టు చేశారు నిందితుని వద్ద నుండి 655 గ్రాముల గంజాయి ఒక మోటార్ సైకిల్ మొబైల్ ఫోను స్వాధీనం చేసుకున్నారు. జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పి ఉమామహేశ్వర రావు పర్యవేక్షణలో సర్కిల్ ఇన్ స్పెక్టర్ సురేష్ బాబు ఎస్సై కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై కే శ్వేత సిబ్బంది సాగర్ సత్తయ్య శ్రీనివాస్ ఎల్లయ్య లను జిల్లా ఎస్పీ అభినందించారు కోరుట్ల పట్టణ మరియు పరిసర గ్రామల యువతకు ఎవరు కూడా చెడు వ్యసనాలకు మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని వాటికి అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎవరైనా గంజాయి త్రాగినా కొన్నా అమ్మినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు అలాగే గంజాయి గురించి ఎవరైనా సమాచారం తెలియజేస్తే వారి సమాచారం గోప్యంగా ఉంచుతామని తెలిపారు ఎస్సై కే శ్వేత సిబ్బందిని డిఎస్పి అభినందించారు

# ప్రభుత్వ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేతలు

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగస్టు 06**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం 125 డివిజన్ పరిధి లోని ప్రభుత్వ భూములలో వెలసిన అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారు. గాజుల రామారం సర్వే నెంబర్ 329/1 లో గల దేవేందర్ నగర్ చౌరస్తా లో కొద్ది రోజుల క్రితం నిర్మించిన గదులను మంగళవారం అధికారులు కూల్చివేశారు. చెరువు సమీపంలో వెలసిన అక్రమ నిర్మాణాలే లక్ష్యంగా చేసుకుని అధికారులు 51 గదులను నేలమట్టం చేశారు. గాజుల రామారంలో హైడ్రా అధికారులు రంగంలోకి దిగి కూల్చివేతలు చేపట్టడంతో కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. సర్వే నంబర్స్ 329, 307, 342, వెలసిన అక్రమ నిర్మాణాల కూల్చివేతలు తో పాటు గాజుల రామారం పరికి చెరువు సమీపంలో మన్ భూమ్ కన్స్ట్రక్షన్ నిర్మించిన అక్రమ భవంతుల పై దృష్టి సారిస్తున్నట్లు సమాచారం. గాజుల రామారం సర్కిల్ పరిధిలో దేవేందర్ నగర్ సర్వే నెంబర్ 329 ప్రభుత్వ స్థలంలో వెలసిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఆదేశాలతో కొరడా ఝులిపించారు బాలానగర్ ఏసిపి హనుమంతరావు సమక్షంలో సూరారం సిఐలు భరత్ కుమార్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సుమారు వందమంది పోలీసుల భద్రతతో మూడు ప్రొక్లైన్ లను ఉపయోగించి అక్రమంగా నిర్మించిన గదులను అధికారులు నేల మట్టం చేశారు









# బంగ్లాదేశ్‌లో పరిస్థితులు వేగంగా మారుతున్నాయి

- బంగ్లాదేశ్ పరిస్థితులపై విదేశాంగ మంత్రి ప్రకటన
- భారత రాయబార కార్యాలయం ద్వారా ఆ దేశంలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తున్నాం
- మైనారిటీల స్థితిగతులను పర్యవేక్షిస్తున్నాం..
- బంగ్లాదేశ్‌లో విపరీతమైన దోపిడీలతోపాటు అల్లర్లు జరుగుతున్నట్లు పలు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి
- ఇరు దేశాల మధ్య సరిహద్దు కాపలా దళాలను మరింత అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే ఆదేశించాం

# ఘనంగా పిఆర్ టియు తెలంగాణ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన వేడుకలు

**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి ఆగస్టు 06:** మహాదేవ్ పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల మహాదేవ పూర్ ఎస్సీ కాలనీలో పిఆర్ టియు తెలంగాణ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఆయన యొక్క సేవలను గుర్తు చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పిఆర్ టి యు తెలంగాణ ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత గా ప్రొఫెసర్ జయశంకర్ సార్ ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు ఆయనను యొక్క తెలంగాణ సిద్ధాంతకర్త గాను మలిదశ ఉద్యమానికి రూపకర్త గాను అభివర్ణించారు. ఈ సందర్భంగా నేటి కాలంలో ఉపాధ్యాయులు విద్యార్థులు యువత ఆయన యొక్క స్ఫూర్తిదాయకమైన ఉద్యమ తీరును అలవర్చుకోవాలని అన్నారు.రానున్న కాలంలో ప్రొఫెసర్ జయశంకర్ యొక్క కలల తెలంగాణ ను సాకారం చేయడంలో ప్రతి ఒక్కరు తెలంగాణ అభివృద్ధికి పాటు పడాలని ఆయన కోరడం జరిగింది. కార్యక్రమంలో జెడ్ పి హెచ్ ఎస్ ఉర్దూ మీడియం ప్రధాన ఉపాధ్యాయులు ప్రకాష్ బాబు ప్రైమరీ స్కూల్ ప్రధాన



ఉపాధ్యాయులు తిరుపతి కళ్యాణి సరావత్ జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి శరత్ రాజుకుమార సునీత రశీదా శ్రీనివాస్ రాంబాబు అర్జున్ మహ్మద్ మహేష్ మాజీ స్కూల్ చైర్మన్ ధర్మయ్య ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగస్టు 06:** మెట్ పల్లి పట్టణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో మెట్ పల్లి పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహ ఆవిష్కరణ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ తో పాటు జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మున్సిపల్ చైర్మన్ రణవేని సుజాత సత్యనారాయణ వైస్ చైర్మన్ బోయిన్ పల్లి చంద్రశేఖర రావు కౌన్సిలర్ మనుమయ సంఘం సభ్యులు పాల్గొన్నారు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ విగ్రహావిష్కరణ అనంతరం మాట్లాడుతూ ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి రోజు ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా సంతోషకరమని ఆయన తెలంగాణ పోరాట వీరుడు అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ నేను ఎమ్మెల్యేగా ఉండగా ఆయనను ఎన్నోసార్లు కలిశానని వారు ఎప్పుడు ఏది మాట్లాడినా తెలంగాణ ఆవిర్భావం కోసమే మాట్లాడేవారని తెలంగాణ మే ఆయన ప్రాణమని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం అధ్యక్షులు పులి మామిడి చంద్రయ్య కార్యదర్శి సుద్దుల హనుమాండ్లు చుతాహరి రవీందర్ లక్ష్మణ్ గోవర్ధన్ చారి వెంకన్న దేవయ్య చిన్నయ్య నవీన్ నాగభూషణం హనుమాండ్లు రాజేందర్ దామోదర్ లక్ష్మీ రాజం రాజశేఖర రాజు విఠల్ గంగాధర్ కుమార్ అశోక్ మారుతి శ్రీనివాస్ రాజు నర్సయ్య రాములు శంకర్ గంగారాం ఎంఎ అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు మైలారపు లింబాద్రి కి ఘన సన్మానం



**షణ్ముఖ వెలుగు ప్రతినిధి మల్లాపూర్ ఆగష్టు 06:** జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మెట్‌పల్లి పట్టణ వాస్తవ్యుడు మైలారపు లింబాద్రిని మల్లాపూర్ మండల ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు మైలారపు లింబాద్రి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో భవన నిర్మాణానికి స్థలం తీసుకుని జిల్లా ఆర్యవైశ్య మహాసభ సంఘ భవనాన్ని నిర్మించేందుకు జగిత్యాల జిల్లాలోని అన్ని మండలాల ఆర్యవైశ్య మహాసభ సంఘాలకు అనువుగా ఉండేటట్టు శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. పేద ఆర్యవైశ్యుల కోసం అనునిత్యం అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. అనంతరం మండల ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి మేడి శివ సతీమణి మేడి శృతికి నిర్మల్ జిల్లా ముధోల్ గురుకుల పాఠశాలలో లైబ్రేరియన్ గా ప్రభుత్వ ఉద్యోగం సాధించగా ఆమెను ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు మైలారం లింబాద్రి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు చౌడారపు శ్రీనివాస్ శివ శ్రీనివాస్ గుప్తా చౌడారపు పాపయ్య సంఘం శ్రీనివాస్ అక్షింతల లక్ష్మీనారాయణ సోమ గోపికృష్ణ నూనె శ్రీనివాస్ గాదే మనోహర్ నూనె శ్రీనివాస్ నూనె మధుసూదన పల్లి కొండ శ్రీనివాస్ మైలారపు నాగభూషణం లతో పాటు మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా యుద్ధ నౌక గద్దర్ ప్రథమ వర్ధంతి



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో విప్లవ వామపక్ష ప్రజా సంఘాల ఆధ్వర్యంలో యుద్ధనౌక గద్దర్ ప్రథమ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాటనే తూటాగా మార్చి అట్టడుగు వర్గాల ప్రజలను మేల్కొల్పిన అత్యంత ప్రభావితుడు గద్దర్ అని కొనియాడారు. గద్దర్ నోట నుంచి వచ్చిన పాట ప్రజల బ్రతుకుల నుంచే వచ్చిందని ఆ పాటే ప్రజలనే తిరిగి అత్యంత ప్రభావితం చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్ ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తుంగ కుమార్ ప్రజా నాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ రైతు సంఘం జిల్లా నాయకుడు మొరిగాడి చంద్రశేఖర్ ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు పద్మ సుదర్శన్ ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లేపు అడవయ్య కళాకారులు ప్రజా సంఘాల నాయకులు కవి బైరపాక స్వామి ఇక్కిరి శ్రీనివాస్ ఇక్కిరి బిరయ్య నిరటి అయెద్య ఆలేటి వెంకటేష్ వట్టేపు వెంకటేష్ నీలేయ్య యాదగిరి జూకంటి పౌల్ ముట్టెం రాంచద్రం డ్యాన్సర్ వేణు గిరిరాజు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొత్తపల్లి జయశంకర్ జయంతి



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 06:** తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమ మార్గదర్శి తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జయశంకర్ ఉద్యమ స్ఫూర్తి చిరస్మరణీయమని కొనియాడారు. ఏఎంసీ మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్ దయ్యాల సంపత్ జూకంటి ఉప్పలయ్య తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## ప్రిన్సిపాల్ వెంకటేశ్వర గౌడ్ ను సన్మానించిన టిఎన్ఎస్ఎఫ్



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 06:** టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భోగ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఆలేరు జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్ వెంకటేశ్వర గౌడ్ ను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు శ్రీకాంత్ శంకర్ సాయికుమార్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

## గంజాయి సప్లై చేసే వారిని చాకచక్యంగా పట్టుకున్న మెట్ పల్లి ఎస్సై చిరంజీవి





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగస్టు 06:** మెట్ పల్లి ఎస్సై చిరంజీవికి నమ్మదగిన సమాచారం రావడంతో తన సిబ్బందితో కలిసి మంగళవారం ఉదయం వెంకట్రావు పేట లోని గౌతమ్ పెట్రోల్ బంక్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు గంజాయి తో వస్తూ పోలీస్ లను చూసి పారిపోగా మెట్ పల్లి ఎస్సై చిరంజీవి వారిని చాకచక్యంగా పట్టుకున్నారు మెట్ పల్లి పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మగిని దేవ నర్సయ్య కోరే రాజు అనే వారిని అదుపులోనికి తీసుకొని వారి ద్విచక్ర వాహనం తనిఖీ చేయగా వారి వద్ద వంద గ్రాముల గంజాయి దొరికిందని దాని విలువ సుమారుగా ఐదువేల రూపాయలు ఉంటుందని తెలిపారు వారు వచ్చిన ద్విచక్ర వాహనం ను మరియు వారి వద్ద రెండు మొబైల్ ఫోన్ లను స్వాధీన పరుచుకొని తదుపరి చర్యల నిమిత్తం వారిని రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పి ఉమామహేశ్వరరావు తెలిపారు అంతే కాకుండా ఇక నుండి మెట్ పల్లి కోరుట్ల పట్టణ పరిసర ప్రాంతాలలో ఎవరైనా గంజాయిని సరఫరా చేసినా అమ్మినా సేవించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పి ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. గంజాయిని పట్టుకున్న ఎస్ఐ చిరంజీవిని మరియు సిబ్బందిని డిఎస్పి ఉమామహేశ్వరరావు అభినందించారు. ఈ సమావేశంలో డిఎస్పి ఉమామహేశ్వర రావు తో పాటు కోరుట్ల సిఐ బి .సురేష్ బాబు ఎస్సై చిరంజీవి కానిస్టేబుల్ లు రమేష్ మల్లేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగస్టు 06 :** మెట్ పల్లి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో సంఘ భవనంలో తెలంగాణ పోరాట సమరయోధుడు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి పురస్కరించుకొని ఆయన ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షుడు నాంపల్లి సింహాద్రి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ జయంతి మరియు వర్ధంతి లను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని కోరారు. ప్రొఫెసర్ జయశంకర్ మలి దశ ఉద్యమం లో పెద్దన్న పాత్ర పోషించారని ఆయన అడుగుజాడల్లో తెలంగాణ ఉద్యమం తో తెలంగాణ తెచ్చు కున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షులు నాంపల్లి సింహాద్రి సిల్వర్ మార్కెట్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీధర్ సెక్రెటరీ దురిశెట్టి నటరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ధోనోజు వెంకటేష్ ఇందూరి గిరిధర్ నాంపల్లి సంజీవ్ సతీష్, బెజ్జారపు మురళి నాంపల్లి మారుతి ఇల్లెందుల కృష్ణమాచారి ఇల్లెందుల శ్రీనివాస్ తునికి కిషన్ వంగళంపల్లి మహేందర్ బెజ్జాల భూమేశ్వర్ శ్రీధర్ కోటగిరి సంతోష్ సుంకం మహేష్ నరహరి శ్రీనివాస్ వంశీ సదనంతరం నరేష్ ఆంజనేయులు సతీష్ స్వర్ణకారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగం పొందిన ఆర్యవైశ్య మహిళ ను అభినందించిన జిల్లా అధ్యక్షుడు మైలారపు లింబాద్రి

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగస్టు 06:** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన మేడి శృతి ఇటీవలే ప్రభుత్వ ఉద్యోగం పొందినందుకు మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం తరపున సన్మానించారు ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు లింబాద్రి మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు పేద ఆర్యవైశ్యుల ను అన్ని రకాలుగా ఆదుకుంటామని వారు ముందుకు వెళ్ళడానికి మా వంతు కృషి సహాయసహకారాలు అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు కార్యదర్శి యెలిమి రవి వాసవి గార్డెన్స్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ చైతన్య నగర్ వాడకట్టు సంఘం అధ్యక్షులు పుల్లూరు నవీన్ పాల్గొన్నారు



## కోరుట్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఐలాపూర్ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**షణ్ముఖ వెలుగు కోరుట్ల రూరల్ ప్రతినిధి ఆగస్టు 06:** కోరుట్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఐలాపూర్ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని లయన్ నడిపెల్లి వెంకటేశ్వరరావు ప్రారంభించారు ఈ శిబిరంలో రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి వైస్ చైర్మన్ చింద్ర సురేష్ రేకుర్తి హాస్పిటల్ వైద్య బృందం 213 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో 83 మందికి ఆపరేషన్ అవసరమని తెలియజేశారు వారిని రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల అధ్యక్షులు కుందారపు మహేందర్ సెక్రెటరీ శ్రీగాదె నరేంద్ర కోశాధికారి కొమ్మల జగపతి రెడ్డి జిల్లా నాయకులు డిసిఎస్ వాలేంటి శ్రీనివాసరావు అల్లాడి ప్రవీణ్ గుంటుక చంద్ర ప్రకాష్ రీజియన్ చైర్మన్ పోతని ప్రవీణ్ కుమార్ జోన్ చైర్మన్ ఆడెపు కమల జిల్లా నాయకులు డాక్టర్ దిలీప్ రావు ఆడెపు మధు చాప కిషోర్ ఎలిమిళ్ళ ఉషా కిరణ్ గుంటుక సురేష్ విపి కొమ్ముల జీవన్ రెడ్డి పోల రఘునందన్ జక్కని ధనుంజయ్ గుంటుక మహేష్ కొండబత్తిని కృష్ణ గాజంగి నాగభూషణ్ పొలాస రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## చేవెళ్ల డిక్లరేషన్ లోని హామీలను అమలు చేయాలి



**షణ్ముఖ వెలుగు కోరుట్ల రూరల్ ప్రతినిధి ఆగస్టు 06:** తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎస్సీ మోర్చా పిలుపు మేరకు కోరుట్ల పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు బెక్కం అశోక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన చేవెళ్ల ఎస్సి డిక్లరేషన్ లోని అంశాలన్నిటిని అమలు పరచాలని కోరుట్ల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు కాశీ పేట శివాజీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు సోరుపాక రమేష్ జగిత్యాల జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి దొనకొండ నరేష్ బీజేపీ జిల్లా కార్యదర్శి పీసరి నర్సయ్య బిజెవైఎం జిల్లా కార్యదర్శి సాడిగే మహేష్ కోరుట్ల పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు బెక్కం అశోక్ బీజేపీ కోరుట్ల పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్ జోగిన్ పల్లి ఎంపీటీసీ రాజు నరసింహులు పీసరి అనీల్ సోరుపాక సంపత్ కుమార్ రవి కుమార్ పరమేశ్వర్ తిరుపతి చిరంజీవి సాయి బీజేపీ బిజెవైయం ఎస్సీ మోర్చా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి కోరుట్ల ఎమ్మెల్యే పది లక్షల రూపాయల ప్రొసీడింగ్ పత్రాలు అందజేత



**షణ్ముఖ వెలుగు కోరుట్ల డివిజన్ ప్రతినిధి ఆగస్టు 06 :** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం కల్లూరు గ్రామస్థులు తలపెట్టిన నూతన రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కృషితో తిరుమల తిరుపతి దేవస్థానం నుండి ప్రత్యేక నిధులను మంజూరు చేసిన ప్రొసీడింగ్స్ పత్రాలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ చేతుల మీదుగా కల్లూరు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారి శెట్టి రాజేష్ తాజా మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య ఆధ్వర్యంలో గౌడ సంఘం నాయకులైన పుల్లూరి వెంకటేష్ గౌడ్ ఉల్లాల నర్సాగౌడ్ సీపెల్లి అంజా గౌడ్ మాజీ ఉప సర్పంచ్ రాకేష్ తదితరులకు అందజేశారు.

## బంగ్లాదేశ్‌లో దారుణం...

బంగ్లాదేశ్‌లో విధ్వంసం కొనసాగుతోంది. తాజాగా జషోర్ జిల్లాలో ఓ హోటల్‌కు ఆందోళనకారులు నిప్పు పెట్టారు. ఈ ఘటనలో 24 మంది సజీవ దహనమైనట్లుగా తెలుస్తోంది. మృతి చెందిన వారిలో ఒకరు ఇండోనేషియా పౌరుడు ఉన్నాడని లోకల్ మీడియా చెబుతోంది. ఆందోళనకారులు నిప్పు పెట్టిన జబీర్ ఇంటర్నేషనల్ హోటల్ అవామీ లీగ్ ప్రధాన కార్యదర్శి షాహిన్ చక్లాదర్‌కు చెందినది. 21 రోజులుగా విద్యార్థి సంఘాల ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు వందలాది మంది మృతి చెందారు. దీంతో ఇప్పటి వరకు మరణాల సంఖ్య 440కి చేరుకుంది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు సైన్యం తీవ్రంగా కృషి చేస్తోంది. షేక్ హసీనా రాజీనామా చేసి దేశం వీడిన కొన్ని గంటల్లోనే 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని తెలుస్తోంది.

## బంగ్లాదేశ్ పరిస్థితి ప్రతి నియంతకు ఒక గుణపాఠం

బంగ్లాదేశ్‌లో ప్రస్తుత పరిస్థితిపై నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్ ఫరూక్ అబ్దుల్లా స్పందించారు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిస్థితి కేవలం బంగ్లాదేశ్‌కు మాత్రమే కాదని, ప్రతి నియంతకు ఒక గుణపాఠమని ఆయన వ్యాఖ్యానించారు. నియంతృత్వం ఎప్పటికైనా అసంతృప్త జ్వాలలు సెగలుగక్కడానికి కారణమవుతుందని అన్నారు.
ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో తీవ్రమైన అనిశ్చితి నెలకొన్నదని, వారి ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉన్నదని, ఆ దేశంలో అంతర్గత పరిస్థితి కూడా అంత బాగా లేదని ఫరూక్ అబ్దుల్లా చెప్పారు. అందుకే అక్కడ రిజర్వేషన్‌లకు వ్యతిరేకంగా విద్యార్థులు లేవనెత్తిన ఆందోళనలను అణచివేయడం అక్కడి సైన్యానికి గానీ, ఇంకెవరికీ గానీ సాధ్యం కాలేదని తెలిపారు.

## తప్పుడు కేసులో కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారు : భగవంత్ మాన్



మోదీ సర్కార్ అరవింద్ కేజ్రీవాల్‌పై తప్పుడు కేసు బనాయించి జైలుకు పంపిందని పంజాబ్ సీఎం భగవంత్ మాన్ అన్నారు. కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారు కానీ ఆయన ఆలోచనలను మీరు ఎలా నిర్బంధిస్తారని ప్రశ్నించారు. హొషియార్పూర్‌లో భగవంత్ మాన్ మంగళవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కేజ్రీవాల్ సిద్ధాంతాన్ని విశ్వసించే కోట్లాది ప్రజలను మీరు ఏం చేస్తారని నిలదీశారు. ప్రజలను నిరంకుశంగా అణిచివేస్తే వారు కొన్నేండ్ల పాటు మౌనం దాల్చవచ్చని కానీ 20 ఏండ్ల అనంతరం వారు మేల్కొంటే ఏం జరుగుతుందో ఇవాళ బంగ్లాదేశ్‌లో చూస్తున్నామని చెప్పారు. ప్రజల ఆగ్రహం కట్టలుతెంచుకోవడంతో బంగ్లాదేశ్ ప్రధాని తన పదవికి రాజీనామా చేసి అరగంటలోనే పారిపోయారని చెప్పారు. ప్రధాని నివాసం నుంచి ప్రజలు వస్తువులను తీసుకువెళ్లారని చెప్పారు. దీర్ఘకాలం ప్రజలను వేధిస్తే ఇదే జరుగుతుందని హెచ్చరించారు. యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకురావాలని, కానీ మీరు మీ సొంత కుటుంబాలకు మేలు చేయడంలో తలమునకలయ్యారని, ఇందుకు బంగ్లాదేశ్ ఉదంతమే గొప్ప పాఠమని భగవంత్ మాన్ అన్నారు.

## బీజేపీ, జేడీయూ నేతల నిర్వాకం బయటపెట్టాం




కాంగ్రెస్ జన్ ఆందోళన యాత్రలో బీజేపీ, జేడీయూ నేతలే లక్ష్యంగా కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ విమర్శలు గుప్పించారు. హెచ్‌డీ కుమారస్వామి, బీఎస్ యడియూరప్ప సహా విపక్ష నేతలు గతంలో చేసిన ప్రకటనల వీడియోను ప్రదర్శించారు. తాము రాజకీయ కోణంలోనే ఇలా చేస్తున్నామని కాషాయ నేతలు అనుకోవచ్చని కానీ అది వాస్తవం కాదన్నారు. వారు ఏం మాట్లాడారనేదే తాము చూపామని చెప్పారు. ప్రధాని మోదీ కేవలం అయిదు నిమిషాల్లోనే మేకేదాటు ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చేలా చూస్తానని కుమారస్వామి చెప్పిన విషయాన్ని డీకే శివకుమార్ గుర్తుచేశారు. కుమారస్వామి గురించి యడియూరప్ప ఏం మాట్లాడారు, బీజేపీ, ప్రధానమంత్రిని ఉద్దేశించి కుమారస్వామి ఏం మాట్లాడారనేది తాను చూపాలని అనుకున్నానని చెప్పారు. కాగా, కర్నాటకలో సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ అవినీతికి పాల్పడుతున్నదని ఆరోపిస్తూ బీజేపీ–జేడీఎస్ చేపట్టిన ఛలో మైసూర్ పాదయాత్రపై కర్నాటక మంత్రి డాక్టర్ శరణ్ ప్రకాష్ పాటిల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వారు పాదయాత్ర చేయడం లేదని పశ్చాత్తాప యాత్ర చేస్తున్నారని వ్యాఖ్యానించారు. పాటిల్ మంగళవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కర్నాటకలో అవినీతిని ప్రారంభించిందే కాషాయ నేతలని దుయ్యబట్టారు. ఈ విషయంలో తాము ప్రజల్లో అవగాహన తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. బీజేపీ నేతలు తాము చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకే పాదయాత్ర పేరిట హంగామా చేస్తున్నారని మంత్రి డాక్టర్ శరణ్ ప్రకాష్ పాటిల్ ఆరోపించారు. అవినీతిలో నిండా మునిగిన కాషాయ నేతలు తాము అధికారం కోల్పోగానే ఇప్పుడు అవినీతి జరుగుతోందని గగ్గోలు పెడుతున్నారని మంత్రి బీజేపీ నేతలను ఎద్దేవా చేశారు.

## వారిది పాదయాత్ర కాదు పశ్చాత్తాప యాత్ర బీజేపీ యాత్రపై కర్నాటక మంత్రి సెటైర్లు



కర్నాటకలో సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ అవినీతికి పాల్పడుతున్నదని ఆరోపిస్తూ బీజేపీ–జేడీఎస్ చేపట్టిన ఛలో మైసూర్ పాదయాత్రపై కర్నాటక మంత్రి డాక్టర్ శరణ్ ప్రకాష్ పాటిల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వారు పాదయాత్ర చేయడం లేదని పశ్చాత్తాప యాత్ర చేస్తున్నారని వ్యాఖ్యానించారు. పాటిల్ మంగళవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కర్నాటకలో అవినీతిని ప్రారంభించిందే కాషాయ నేతలని దుయ్యబట్టారు. ఈ విషయంలో తాము ప్రజల్లో అవగాహన తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. బీజేపీ నేతలు తాము చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకే పాదయాత్ర పేరిట హంగామా చేస్తున్నారని మంత్రి డాక్టర్ శరణ్ ప్రకాష్ పాటిల్ ఆరోపించారు. అవినీతిలో నిండా మునిగిన కాషాయ నేతలు తాము అధికారం కోల్పోగానే ఇప్పుడు అవినీతి జరుగుతోందని గగ్గోలు పెడుతున్నారని మంత్రి బీజేపీ నేతలను ఎద్దేవా చేశారు. ఇక ముడా, వాల్మీకి కుంభకోణాల్లో కర్నాటక సీఎం హస్తముందని, ఈ అవినీతి కుంభకోణాల్లో కూరుకుపోయిన సీఎం సిద్ధరామయ్య తక్షణమే పదవికి రాజీనామా చేయాలని పాదయాత్రలో పాల్గొన్న బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కార్ అవినీతికి వ్యతిరేకంగా బీజేపీ నేతలు చేపట్టిన బెంగళూరు–మైసూర్ పాదయాత్ర వారం రోజుల పాటు కొనసాగనుంది. నాలుగో రోజు పాదయాత్రలో కేంద్ర మంత్రి, జేడీఎస్ నేత హెచ్‌డీ కుమారస్వామి, ఆయన కుమారుడు, పార్టీ యువనేత నిఖిల్ కుమారస్వామి, కర్నాటక బీజేపీ చీఫ్ బీవై విజయేంద్ర, ఆర్ అశోక తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో కార్యాలయంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు ప్రతినిధి మల్లాపూర్ ఆగస్టు 06:** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ మల్లాపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తహశీల్దార్ వీర్ సింగ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు కర్త ఆచార్య జయశంకర్ రే నని ఆయన చూపిన బాటలో నడిచిన తెలంగాణ ఉద్యమ ప్రతిఫలమే నేటి తెలంగాణ రాష్ట్రమని మనమంతా ఆయనకు రుణ పడి ఉన్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ పథకంలో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

*టీజేయు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఎండి షా నూర్ బాబా*

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 06 :** ఇందిరమ్మ పథకంలో జర్నలిస్టులకు



మొదటి ప్రాధాన్యత కల్పించాలని టీజేయు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఎండి షా నూర్ బాబా ప్రభుత్వాన్ని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రం రహదారి బంగళాలో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో నివాసయోగ్యమైన పట్టా స్థలాలు ఇచ్చి జిల్లాలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరినీ ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ నరేష్ జిల్లా ఉపాధ్యక్షుడు శనిగరం శ్రీనివాస్ ఆలేరు మండల అధ్యక్షుడు చింతకింది వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి గంగదారి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**షణ్ముఖ వెలుగు ప్రతినిధి మల్లాపూర్ ఆగస్టు 6:** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్



జయశంకర్ జయంతి పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజేందర్ రెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీవో రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జయశంకర్ తన జీవితాంతం పాటు పడ్డారని గుర్తు చేశారు. రాష్ట్ర ఏర్పాటే ఏకైక ఎజెండాగా తెలంగాణ భావజాల వ్యాప్తికి నిరంతరం కృషి చేశారని కొనియాడారు. జయశంకర్ ఆశయాల సాధనకు చిత్తశుద్ధితో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సూచనలు సలహాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న రాజోజు నరేంద్ర చారి చిన్న నాటి తోటి మిత్రులు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగస్టు 06:** అనారోగ్యంతో మృతిచెందిన తమ చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన బాల్యమిత్రులు యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన రాజోజు నరేంద్ర చారి గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తన పదో తరగతి (2009-10) బ్యాచ్ విద్యార్థులు నరేంద్ర చారి కుటుంబాన్ని పరామర్శించి ఇరువై ఏడు వేలు రూపాయల ఆర్థిక సాయాన్ని మృతుడి తల్లికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా అతని స్నేహితులు మాట్లాడుతూ చిన్న వయసులో మిత్రుడిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. మాతోపాటు అడ్డగూడూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివిన నరేంద్ర చారి అందరితో కలిసిమెలిసి ఆప్యాయతగా ఉండేవాడని గుర్తు చేసుకున్నారు. స్నేహితుని కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తోట నగేష్ పయ్యావుల రమేష్ మారిశెట్టి మల్లేష్ లక్ష్మణాచారి బాలెంల నరేందర్ శంకర్ గూడెపు నరేష్ మంద నవీన్ బడేటి సతీష్ పూజారి యాదగిరి కంచి మచ్చగిరి పనుమటి ప్రశాంత్ నాగార్జున తదితరులున్నారు.

# సభ్యత్వాల రద్దు సాధ్యమేనా

-మొదటిపేజీ తరువాయి

ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు రాకపోయినా.. ఆ పార్టీ తరపున కేటీఆర్, హరీశ్‌రావు అధికార పక్షాన్ని ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నించారు. ఇక అధికార పార్టీ కూడా ఆ ఇద్దరితోపాటు కేసీఆర్‌ను టార్గెట్‌గా చేసుకుని దీటుగా వ్యవహరించింది. గత ప్రభుత్వ వైఫల్యాలను సభలోనే ఎండగట్టింది. దీంతో సభలో ప్రతీ చర్చ సందర్భంగా మాటల తూటాలు పేలాయి. ఇక చివరి రోజు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సభలో మాట్లాడిన భాష, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖ్యలు రచ్చకు దారితీశాయి. ఇదిలా ఉంటే.. సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తరచూ పోడియం వద్దకు వెళ్లి అడ్డుకోవడం, నిరసన తెలుపడం అధికార పక్షానికి చికాకు తెప్పించింది. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి సభలో కొందరు బీఆర్ఎస్ లీడర్లు సభా నిబంధనలను ఉల్లంఘించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అరడజను మంది సభ్యత్వాలను రద్దు చేయాలంటూ వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఆ కామెంట్ గులాబీ లీడర్లలో గుబులు పెట్టిస్తోంది. సీఎం టార్గెట్ చేసిన ఆ అరడను మంది ఎమ్మెల్యేలు ఎవరు.. ఎవరెవరిని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేశారు.. పదే పదే పోడియం వద్దకు వెళ్లి, విమర్శలను ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు ఎవరు? అన్న చర్చ ఇటు బీఆర్ఎస్‌లో.. అటు తెలంగాణ వ్యాప్తంగా జరుగుతోంది. విపక్ష సభ్యులను భయపెట్టేందుకే సీఎం అలా మాట్లాడారా? లేక నిజంగానే ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేస్తారా? అన్న ఉత్కంఠ నెలకొంది.సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్లు సభ్యత్వాలను రద్దు చేయాలని స్పీకర్ భావిస్తే, ముందుగా సభ్యత్వ రద్దు వేటు పడేది ఎవరిపై..! ఆ ఆరుగురు ఎవరు? కసరత్తు ఏ విధంగా ఉంటుందనే చర్చ గులాబీ లీడర్లలో మొదలైంది. మరోవైపు సభ్యరత్వం రద్దు తర్వాత ఎలాంటి విమర్శలు రాకుండా ఉండేందుకు సరైన ఆధారాలు చేతికి వచ్చిన తర్వాత సమయం, సందర్భం చూసుకుని వేటు వేయాలని అధికార కాంగ్రెస్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి అసెంబ్లీలో (2014?18) నాటి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్ కుమార్ సభ్యత్వాలను అప్పటి స్పీకర్ మధుసూదన చారి రద్దు చేశారు. ఇదే విషయాన్ని ఇటీవల సీఎం రేవంత్ ప్రస్తావించారు. గతంలో ఉన్న సంప్రదాయాలను దృష్టిలో పెట్టుకుని రూల్స్‌ను అతిక్రమించిన






ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేయాలని సీఎం ప్రస్తుత స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు సూచించారు. గతంలో రద్దు జరిగిన నేపథ్యంలో ప్రస్తుతం కూడా ఆ అవకాశం ఉందని తెలుస్తోంది.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతేడాది డిసెంబర్‌లో 6 రోజుల పాటు అసెంబ్లీ నిర్వహించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా 9 రోజులపాటు సెషన్స్ నడిచింది. ఈ రెండు సమావేశాల్లోనూ కొందరు బీఆర్ఎస్ సభ్యుల ప్రవర్తనపై విమర్శలున్నాయి. సభా నియమాలను ఉల్లంఘిస్తూ పదే పదే పోడియం వద్దకు వెళ్లి నిరసనలు తెలపడం, సమయం వృథా చేయడం, అరుపులు, కేకలతో సభా కార్యక్రమాలను అడ్డుకుంటున్నట్టు ఆరోపణలున్నాయి. తాజాగా నిర్వహించిన బడ్జెట్ సమావేశాల్లోనూ సదరు ఎమ్మెల్యేల తీరు అదే విధంగా ఉన్నట్టు అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఆ జాబితాలో కొత్తగా ఎన్నికైన ఇద్దరు, ముగ్గురు ఎమ్మెల్యేలతోపాటు కొందరు సీనియర్ సభ్యులు ఉన్నట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే..సభలో విపక్ష ఎమ్మెల్యేల ప్రవర్తనపై పూర్తి ఆధారాలు సేకరించే పనిలో అధికార పార్టీ ఉంది. ఏయే రోజుల్లో ఎవరు ఎలా వ్యవహరించారు? ఏ విధమైన భాష వాడారు? అనే సాక్ష్యాలను సేకరిస్తున్నట్టు సమాచారం. వాస్తవానికి సభా కార్యక్రమాలు సాగుతున్నంత సేపు లైవ్ టెలికాస్టింగ్ సహజంగా ఉంటుంది. నిరసనలు, స్లోగన్స్, పోడియం ముట్టడించిన దృశ్యాలు మాత్రం లైవ్‌లోకి వెళ్లకుండా సిబ్బంది జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ పోడియం వద్దకు వచ్చే ప్రతి ఎమ్మెల్యే కదలికలనూ చిత్రీకరించేందుకు ప్రత్యేక కెమెరాలు ఏర్పాటు చేస్తారు. ఆ కెమెరాల్లో రికార్డయిన విజువల్స్‌ను ప్రస్తుతం సేకరిస్తున్నట్టు తెలిసింది. సభలో ఉపయోగించిన పరుష పదాలు సైతం కెమెరాల్లో రికార్డు అయినట్టు సమాచారం. వాటన్నింటినీ సమయం, సందర్భం ప్రకారం బహిర్గతం చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.కొందరు ఎమ్మెల్యేలు సభలో ప్రవర్తిస్తున్న తీరుపై బీఆర్ఎస్ పక్షం నుంచే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సభా సంప్రదాయాలను ఉల్లంఘించొద్దని పదేపదే సూచించినా కొందరు పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. దూకుడుగా ప్రవర్తిస్తున్న కొత్త ఎమ్మెల్యేలను కంట్రోల్ చేయాల్సిన మాజీ మంత్రులు మౌనంగా ఉంటున్నారు. కొన్ని సార్లు సదరు ఎమ్మెల్యేలను ఎంకరేజ్ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అందువల్లే కొత్త ఎమ్మెల్యేలు సభలో ఇష్టానుసారంగా వ్యవరిస్తున్నారని టాక్ ఉంది.

# థర్డీ ఇయర్స్ ఇండస్ట్రీ... అయినా ముగ్గురు మౌనం

**హైదరాబాద్ :** మ్మడి రాష్ట్రంలోనూ మంత్రులుగా పనిచేసిన అనుభవం వారిది. రాష్ట్రంలో అన్ని విషయాలపై సమగ్ర అవగాహన ఉన్న నేతలు. కానీ ఎందుకో ఇప్పుడు ఎక్కువగా మౌనాన్నే ఆశ్రయిస్తున్నారు. మరీ ముఖ్యంగా అసెంబ్లీలో కొందరు సీనియర్ తీరును చూసి కాంగ్రెస్ కార్యకర్తలే ఆశ్చర్యపోతున్నారు. వాగ్ధాటిలో తిరుగులేని నేతలు? ఇలా మౌనమునుల్లా మారిపోయేరేంటి? అని చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యేలు సైతం మంత్రుల వ్యవహారశైలిపై పెదవి విరుస్తున్నారు. అసలు సీనియర్ మంత్రులకు ఏమైంది? రాజకీయంగా అలసిపోయారా?కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు మంత్రుల వ్యవహారశైలిపై ఆ పార్టీలో విస్తృత చర్చ జరుగుతోంది. పాలిటిక్స్‌లో 30 ఇయర్స్ అనుభవం ఉన్న నేతలు?. అసెంబ్లీలో అనుసరించిన విధానంపై రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విపక్షం ధాటిగా దాడి చేసినా, కొందరు మంత్రులు నిమ్మకు నీరెత్తనట్లు ప్రవర్తించడం విమర్శలకు దారి తీస్తోందంటున్నారు. ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై విమర్శలు, ఆరోపణలతో విరుచుకుపడితే? అధికార పక్షం పెద్దగా స్పందన కనిపించ లేదన్న వాదన వినిపిస్తోంది. అసెంబ్లీలో ప్రతిపక్షాల దాడిని తిప్పికొట్టడానికి అనుభవం ఉన్న సభ్యులు లేకపోవడమే కారణమా? అంటీ అదీకాదనే వాదన ఉంది. ఎందుకంటే ప్రస్తుత అసెంబ్లీలో కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేల్లో సుదీర్ఘ అనుభవం ఉన్నవారే ఎక్కువగా ఉన్నారు. 11 మంది మంత్రుల్లో అంతా సీనియర్లే అయినా? ప్రతిపక్షాల దాడిని అడ్డుకోలేకపోయారనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న మెజార్టీ మంత్రుల్లో కొందరు సమైక్య రాష్ట్రంలోనూ అమాత్య పదవులను అనుభవించారు. ఉమ్మడి రాష్ట్రంలో డిప్యూటీ సీఎంగా పనిచేసిన దామోదర రాజనర్సింహ, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణా రావు ప్రస్తుతం ప్రభుత్వంలో కీలకంగా ఉన్నారు. కానీ, వీరిలో ఒకరిద్దరు తప్ప మిగిలిన వారు ప్రతిపక్ష దాడిని ఎదుర్కోవడంలో అనుభవానికి తగ్గట్టు




వ్యవహరించలేదని విమర్శలు ఎదుర్కొంటున్నారు.బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తే? మంత్రుల నుంచి పెద్దగా స్పందన కనిపించలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే పెదవి విరుస్తున్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వర రావు, కొండా సురేఖ వారి శాఖలుపై చర్చ జరిగిన సందర్భాల్లో తప్ప, ఇంకెప్పుడూ మాట్లాడకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. డిప్యూటీ సీఎం భట్టి విర్కమార్క సైతం ఆర్థిక, విద్యుత్ శాఖలపై చర్చ సందర్భంగానే స్పందిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సభలో లేని సమయంలో తప్పదన్నట్లు రెస్పాండ్ అవుతున్నారు భట్టి. మరోవైపు శ్రీధర్ బాబు శాసనసభా వ్యవహారాల మంత్రిగా ఉన్నారు కాబట్టి సభలో గందరగోళం నెలకొన్నప్పుడు, సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంటున్న సమయంలో తప్పదు కాబట్టి స్పందిస్తున్నారని, అది కూడా చాలా పరిమిత స్థాయిలోనే మాట్లాడుతున్నారన్న వాదన వినిపిస్తోంది.ప్రభుత్వంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తప్ప.. మిగతా సీనియర్ మంత్రులు ఎవరూ స్థాయికి తగ్గట్టు విపక్షాన్ని ఎదుర్కోలేకపోయారనే చర్చ జరుగుతోంది. దీంతో సీనియర్లు ఇలా మౌనాన్ని ఆశ్రయించడం వెనుక కారణం ఏమైనా ఉందా? అని ఆరా తీస్తున్నారు. తమకు సంబంధం లేని విషయాల్లో కలగజేసుకుని అనవసరంగా బీఆర్ఎస్‌కు టార్గెట్ కావడం ఎందుకని చాలా మంది మంత్రులు సైలెంట్‌గా ఉంటున్నారని కొందరు చెబుతుండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉన్న దూరం కూడా సీనియర్ మంత్రుల మౌనానికి కారణమన్న టాక్ కూడా ఒకటుంది. ఏది ఏమైనా మంత్రుల మౌనాన్ని అదునుగా తీసుకుని బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై దాడి ఎక్కువ చేశారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## నాగార్జునసాగర్‌కు భారీగా వరద..

## 22 గేట్లను ఎత్తిన అధికారులు

ఎగువ నుంచి నాగార్జున సాగర్ జలాశయానికి వరద కొనసాగుతున్నది. దీంతో అధికారులు 22 గేట్లను ఎత్తివేసి దిగువకు నీటిని వదులుతున్నారు. డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 985.30 అడుగులు ఉన్నది. పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం నిల్వ 298.30 టీఎంసీలు ఉన్నది. ప్రస్తుతం జలాశయానికి 3,74,649 క్యూసెక్కులు ఉండగా.. అవుట్ ఫ్లో 3,54,684 క్యూసెక్కులుగా ఉన్నది. మరో వైపు ఎగువన ఉన్న శ్రీశైలం జలాశయానికి సైతం వరద కొనసాగుతున్నది. దీంతో పదిగేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. డ్యామ్ గరిష్ఠ నీటిమట్టం 885 అడుగులకు.. ప్రస్తుతం 883 అడుగుల మేర నీరు చేసింది. ప్రస్తుతం డ్యామ్‌లో 204.35 టీఎంసీలు నీటి నిల్వ ఉన్నది. కుడి, ఎడమ గట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది.



## ప్రజాపాలనలో ప్రతినిధులకు ప్రతిరోజూ అవమానాలేనా?

-మొదటిపేజీ తరువాయి



ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను అవమానించేందుకు ఈ ప్రభుత్వం ప్రోటోకాల్ విధానాలను ఏమైనా మార్చిందా? అంటూ ప్రశ్నించారు. అయితే, రాజోలి మండలంలోని తుమ్మిళ్ల లిఫ్ట్ మోటార్లను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే విజయుడు స్విచ్ఛాన్ చేసి నీటిని విడుదల చేశారు. పంప్‌హౌస్ మోటార్లు ఆన్ చేసి ఆర్డీఎస్ కాలువ వద్దకు చేరుకున్నారు. మోటార్లు ఆన్‌చేసి మూడుగంటలైనా నీరు రాలేదు. అయితే, తుమ్మిళ్ల నుంచి విజయుడు వెళ్లి కొద్దిసేపటికే కాంగ్రెస్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కార్యకర్తలతో కలిసి పంప్‌లను ఆఫ్ చేశారు. దీంతో ఆర్డీఎస్ కాలువకు నీరు నిలిచిందని తెలుసుకున్న విజయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో సకాలంలో వర్షాలు కురవక పోవడంతో పంటలు ఎండిపోతున్నాయన్నారు. రైతుల సమస్యలను గుర్తించి సాగునీటిని విడుదల చేస్తే కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు. రైతులతో కలిసి తుమ్మిళ్లకు లిఫ్ట్‌ఇరిగేషన్ ప్రాజెక్టు వద్దకు చేరుకున్న ఆయన రోడ్డుపై బైఠాయించారు. ఆ తర్వాత ఆయనను పోలీసులు అరెస్టు చేసి వాహనాల్లో తరలించారు.

## రైతులు ఆందోళన చెందవద్దు

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నప్పటికీ ఈ అంశంలో ముందుకు వెళుతున్నామన్నారు. ప్రతిపక్ష నేతలు తమపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నామన్నారు. మూడు విడతల్లో ఈ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. పాస్ బుక్ లేకపోయినా... తెల్లకార్డు ద్వారా రుణమాఫీ చేస్తున్నామన్నారు. రుణాలు మాఫీ కాకపోయినా ఎవరికీ ఆందోళన వద్దన్నారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల 30 వేల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదన్నారు. ఈ పొరపాట్లు సరిచేసి అర్హులందరినీ రుణవిముక్తుల్ని చేస్తామన్నారు. ఆగస్ట్ 15న రూ.2 లక్షల వరకు రుణమాఫీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి వైరాలో ప్రారంభిస్తారన్నారు.

## తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు.. ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసిన వాతావరణశాఖ



తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. రానున్న మూడురోజుల్లో స్థిరమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో పలుచోట్ల వీచే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం నుంచి బుధవారం వరకు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. బుధవారం నుంచి గురువారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగా, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. హైదరాబాద్‌లో ఆకాశం సాధారణంగా మేఘావృతమై ఉంటుంది.. పలుచోట్ల మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో నిజామాబాద్, వనపర్తి, మెదక్, నల్గొండ, వరంగల్, సిద్దిపేట, మహబూబాబాద్, కొత్తగూడెంతో పాటు పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఖమ్మం జిల్లా కొణిజెర్లలో 148 మిల్లీమీటర్లు, తల్లాడలో 120 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ పేర్కొంది.

## పూర్తి స్థాయి జాతీయ పార్టీగా బీజేపీ

-మొదటిపేజీ తరువాయి



ఓట్లు వచ్చాయి. తెలంగాణలో స్వతంత్రంగా ఎదిగింది. ఒడిశాలో అయితే గవర్నమెంట్ ను ఫాం చేయడం విశేషం. ఆంధ్రాలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు చేయించింది. తెలంగాణలో 35 శాతం సీట్లు సంపాదించింది. గతంలో 19.5 శాతం మాత్రమే కావడం గమనార్హం.నరేంద్ర మోదీ నేతృత్వంలోని నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ - ఎన్డీఏ 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఘన విజయం సాధించి.. కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. ఈసారి 400 కుపైగా సీట్లు సాధిస్తామని కూటమి నేతలు పదే పదే ఎన్నికల ప్రచారంలో చెప్పారు. ఇక బీజేపీ సొంతంగానే 370 సీట్లలో ఘన విజయం సాధిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీతోపాటు కేంద్ర మంత్రులు, బీజేపీ నేతలు ప్రచారం చేశారు. అయితే ఫలితాల వరకు వచ్చేసరికి మాత్రం.. బీజేపీ ఆ స్థాయి దూకుడును ప్రదర్శించలేకపోయింది. ఈ క్రమంలోనే బీజేపీ సొంతంగా లోక్‌సభలో మెజార్టీ మార్కును అందుకోలేకపోయింది. ఈ నేపథ్యంలోనే ఎన్డీఏ కూటమిలోని పార్టీల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది.ఇప్పటివరకు బీజేపీకి కంచుకోటగా ఉన్న ఉత్తర భారత రాష్ట్రాల్లో ఈసారి ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బలు తగిలాయి. ఇక గత 2 ఎన్నికల్లో దక్షిణాదిలో ఒక్క కర్ణాటక తప్ప మిగిలిన రాష్ట్రాల్లో పెద్దగా ప్రభావం చూపించలేకపోయిన బీజేపీ.. ఈసారి మాత్రం బాగా మెరుగైంది. కర్ణాటకలో ఉన్న 28 స్థానాల్లో 16 స్థానాల్లో బీజేపీ ఆధిక్యంలో కొనసాగుతుండగా.. మిత్రపక్షం జేడీఎస్ పార్టీ అభ్యర్థులు 2 స్థానాల్లో ముందంజలో ఉన్నారు. ఇక తెలంగాణలో బీజేపీ గతం కంటే ఎక్కువ సీట్లలో ఆధిక్యంలో కొనసాగుతోంది. 2019 లో 4 సీట్లు గెలుచుకున్న బీజేపీ ఈసారి దానికి రెట్టింపు స్థానాల్లో ముందంజలో ఉన్నారు. తెలంగాణలోని 17 స్థానాల్లో బీజేపీ 8 నియోజకవర్గాల్లో తన హవా కొనసాగిస్తోంది. కేరళలో బోణీ కొట్టిన కమలం పార్టీ రెండు స్థానాల్లో తన ఆధిక్యాన్ని కొనసాగించింది,

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com